సాక్షి
వికారాబాద్
ఆదివారం । 10 । సెప్టెంబర్ । 2023



అవగాహన ఏది?
రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి.
10లో ▸



కార్డన్ సెర్చ్
శాంతిభద్రతల పరిరక్షణకు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ పేర్కొన్నారు.
10లో ▸



ఓపీఎస్ విధానంతోనే మేలు
ఓపీఎస్‌ను అమలు చేయాలని శనివారం ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.
11లో ▸

న్యూస్‌రీల్

‘కమలం’ ఎవరికో!

తాండూరు అసెంబ్లీ టికెట్ కోసం మురళీకృష్ణగౌడ్ దరఖాస్తు



దరఖాస్తు సమర్పిస్తున్న మురళీకృష్ణ గౌడ్

తాండూరు టౌన్: తాండూరు టికెట్ కోసం బీజేపీలోనూ ఆశావహులు అంతకంతకు పెరుగుతున్నారు. తాజాగా శనివారం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీకృష్ణగౌడ్ దరఖాస్తుతో ఆశావహుల సంఖ్య ఐదుకు చేరింది. ఇప్పటికే గత ఎన్నికల్లో ఓటమి పాలైన పటేల్ రవిశంకర్, ఆయన సతీమణి జయశ్రీపటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్‌కుమార్, ఇటీవలే గులాబీ గూటిని వీడి బీజేపీలో చేరిన లక్ష్మారెడ్డి దరఖాస్తులు సమర్పించారు. ఈ ఐదుగురిలో బీఫాం ఎవరికి వస్తుందోనని పార్టీ శ్రేణులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

బాధ్యతగా మెలిగితే నేరాలు తగ్గుముఖం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న సుదర్శన్

వికారాబాద్ అర్బన్: ప్రతీ ఒక్కరు బాధ్యతగా మెలిగితే నేరాలు తగ్గుతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.సుదర్శన్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ.. ఈ లోక్ అదాలత్‌లో 108 కేసులకు రాజీ కుదిర్చామన్నారు. బాధ్యత, క్రమశిక్షణతో జీవనం సాగిస్తే కేసులకు ఆస్కారం ఉండదన్నారు. అన్నదమ్ముల మధ్య వచ్చే భూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. పంతాలకు పోయి కోర్టుల చుట్టూ తిరిగి సమయం, డబ్బు వృథా చేసుకోవద్దన్నారు. తప్పని కారణంగా కోర్టుకు వచ్చిన వారు జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కోటిరెడ్డి, జిల్లా 1వ అదనపు న్యాయ మూర్తి సీహెచ్.చంద్రకిషోర్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రెటరీ డీబీ శీతల్, ప్రిన్సిపాల్ జూనియర్ న్యాయమూర్తి కె.శ్రీకాంత్, రిటైర్డ్ సీనియర్ జడ్జి శాంతరాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

నిమ్స్‌లో ‘వాలెట్ పార్కింగ్’

లక్డీకాపూల్: నిమ్స్ ఆస్పత్రికి వచ్చే రోగుల వాహనాలను నిర్ణీత పార్కింగ్ స్థలాల్లో పార్క్ చేసేలా యాజమాన్యం చర్యలు చేపట్టింది. వాలెట్ పార్కింగ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు ప్రత్యేకంగా ఇద్దరు డ్రైవర్లను నియమించింది. రోగులు అత్యవసర పరిస్థితుల్లో రోడ్డు పక్కనే వదిలిపెట్టే వాహనాలను తమ సిబ్బందే ఆయా పార్కింగ్ స్థలాల్లో పార్క్ చేసే విధంగా చర్యలు తీసుకున్నామని డిప్యూటీ మెడికల్ సూపరింటిండెంట్ డాక్టర్ ఎస్. లక్ష్మీ భాస్కర్ తెలిపారు. దీని వల్ల ప్రాంగణంలో ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్క్ చేయకుండా కట్టడి చేసినట్టు అవుతుందని, అదే సమయంలో రోగులకు ఇబ్బంది కలగకుండా వాలెట్ పార్కింగ్ సిస్టంను ప్రవేశపెట్టామన్నారు. నిమ్స్‌కు వచ్చే రోగులు, వారి సహాయకుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకునే ఈ తరహా సేవలను అందిస్తున్నామన్నారు. ఉచిత రవాణా సదుపాయానికి మరో రెండు ఈ– కార్లు అందుబాటులోకి రానున్నట్లు లక్ష్మీభాస్కర్ తెలిపారు.

గెలుపు ఏకపక్షమే..

- ఎంపీగా రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేగా రోహిత్‌రెడ్డి విజయం ఖాయం
- పైలట్ విజయం కోసం ప్రచారం చేస్తా
- మైన్స్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- మంత్రిగా తొలిపర్యటన నేపథ్యంలో నేతల ఘనస్వాగతం



మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీని గజమాలతో సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తాండూరు: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గంలో విజయం ఏకపక్షమేనని గనులు, భూగర్భ వనరులు, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంత్రి పదవి చేపట్టిన తర్వాత పట్నం, అసెంబ్లీ టికెట్ లభించిన తర్వాత ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తొలిసారి ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి నియోజకవర్గంలో పర్యటించారు. వీరికి గులాబీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా నాయకులు భారీ గజమాలతో సన్మానించారు. విలియంమూన్ సర్కిల్ నుంచి రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. సీఎం కేసీఆర్ మంత్రి వర్గంలో మరోమారు అవకాశం దక్కడం ఆనందంగా ఉందన్నారు. రవాణా శాఖ మంత్రిగా నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గంలో రోహిత్‌రెడ్డికి ఎటువంటి పోటీ ఉండదని.. ఆయన మరోమారు ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమన్నారు. పైలట్ గెలుపు కోసం గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేస్తానన్నారు. నియోజకవర్గంతో పాటుగా జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాల గెలుపు బాధ్యత తీసుకుంటానని చెప్పారు. మూడవ సారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి పదవి వస్తుందన్నారు. ప్రతి పక్షాలకు పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరక్క సతమతమవుతున్నారని ఎద్దేవా చేశారు. భారీ మెజార్టీతో పట్నం –పైలట్ కాంబినేషన్, సీఎం కేసీఆర్ సత్తా ప్రతిపక్షాలకు చూపాలన్నారు.

ఇద్దరి మైత్రి.. ప్రతిపక్షాలకు ఇరకాటం

తాండూరులో పట్నం–పైలట్ వర్గాలు కలిసిపోవడంతో ప్రతిపక్షాలు ఇరకాటంలో పడ్డాయని ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డిల సహకారంతో తాండూరు అసెంబ్లీపై గులాబీ జెండా ఎగురవేస్తానన్నారు. గతంలో మంత్రి మహేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సీఎం కేసీఆర్ చొరవతో తాను చేపట్టిన అభివృద్ధి పనులే బీఆర్‌ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తాయన్నారు. తాము నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులమన్నారు. ప్రతి పక్షాలకు అభ్యర్థులు కరువవ్వడంతో కొందరు నేతలు స్వలాభంకోసం వలస వస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు తమ వైపే ఉన్నారని.. ఇప్పటికే వారు గెలుపును నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సందల్‌రాజుగౌడ్, సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, పంజుగుల శ్రీశైలంరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అప్పూ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, యాలాల మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, మల్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, రాందాస్, కోహీర్ తదితరులు పాల్గొన్నారు.

గని వ్యాపారుల సమస్యలకు పరిష్కారం

తాండూరు ప్రాంతంలో గని వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు.శనివారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి నివాసంలో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ మధ్య విబేధాలు తొల గడంతో సీఎం కేసీఆర్ తనకు రెండోసారి మంత్రిగా అవకాశం కల్పించారన్నారు. పార్టీ నాయకులమంతా రోహిత్‌రెడ్డి గెలుపునకు పనిచేస్తామన్నారు.తాను గతంలో మంత్రిగా పనిచేసిన సమయంలో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చానని..అంతే పోటీగా ప్రస్తుత ఎమ్మెల్యే.. సీఎం కేసీఆర్ చొరవతో నిధులు తీసుకువచ్చారన్నారు. తాండూరు అభివృద్ధి కోసమే తాము నిరంతరం కృషి చేస్తామన్నారు. తాము కలిశాం... త్వరలోనే తమ అనుచరులు కలుస్తారని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మూడో సారి మంత్రి పదవి ఇస్తారా అని అగడడంతో ఎంపీ రంజిత్‌రెడ్డి స్పందిస్తూ.. సీఎం కేసీఆర్ మాటకు కట్టుబడి ఉంటారన్నారు. వచ్చే రోజుల్లో మహేందర్‌రెడ్డికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. అనంతరం నేతలంతా అభివాదం చేశారు. ఎమ్మెల్యేకు మంత్రి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు.



నియామకపత్రాలతో పంచాయతీ కార్యదర్శులు

హామీ ఇచ్చాం.. నెరవేర్చాం

- మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి
- 309 మంది పంచాయతీ కార్యదర్శులకు నియామకపత్రాలు

వికారాబాద్: సుపరిపాలన కోసమే సీఎం కేసీఆర్ నూతన పంచాయతీల ఏర్పాటు చేశారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నాలుగేళ్ల శిక్షణ పూర్తిచేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం జేపీఎస్‌లకు నియామక ఉత్తర్వులు జారీ చేశారన్నారు. నాలుగేళ్ల క్రితం 5,721 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించగా.. నేడు శిక్షణ పూర్తైన 5,038 మందికి శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తూ నియామక పత్రాలు అందజేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 429 మందికి గాను 309 మందికి నియామక పత్రాలు అందజేశారు. విధి నిర్వహణలో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేలా ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు.

గ్రామాల అభివృద్ధిలో మీరే కీలకం: ఎంపీ

గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్ర ఉంటుందని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి నిరంతరం తపించే వ్యక్తి అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఇందుకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా పంచాయితీ అధికారి తరుణ్‌కుమార్, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, కాలె యాదయ్య, మహేశ్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్, జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమయార్, ఎంపీపీ చంద్రకళ, మున్సిపల్ చైర్మన్ మంజుల, తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకే డబుల్ ఇళ్లు కేటాయించాలి

- తుక్కుగూడ బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా



తుక్కుగూడలో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు, స్థానికులు

తుక్కుగూడ: మున్సిపల్ పరిధిలోని మంఖాల్, సర్దార్‌నగర్ గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను స్థానికులకే కేటాయించాలని శనివారం తుక్కుగూడలో బీజేపీ ఆధ్వ ర్యంలో నిరసనకు దిగారు. శ్రీశైలం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని రైతుల భూముల్లో నిర్మించిన డబుల్ బెడ్రూంలను స్థానికులకు ఇవ్వకుండా మంత్రి సబితారెడ్డి నగరానికి చెందిన యాకత్‌పూర్, చార్మినార్, మలక్‌పేట, చాంద్రాయణగుట్ట ప్రాంతానికి చెందిన మజ్లిస్ నేతలు, మైనార్టీలకు కేటాయించారని విమర్శించారు. ఇక్కడ నిర్మించిన వాటిలో 2,400 ఇళ్లను స్థానికంగా ఉన్న నిరుపేదలు, ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కాకుండా ఒకే వర్గానికి కేటాయించడంలో పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. స్థానికులకు న్యాయం జరిగే వరకు ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధు మోహన్, మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, పలువురు కౌన్సిలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

విజయభేరికి సిద్ధం

- 17న తుక్కుగూడ కేంద్రంగా కాంగ్రెస్ సభ
- హాజరు కానున్న సోనియా, రాహుల్, ఖర్గే, ఇతర ప్రముఖులు
- సభాస్థలి, ఏర్పాట్లను పరిశీలించిన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న రేవంత్‌రెడ్డి

సాక్షి, రంగారెడ్డి జిల్లా: తుక్కుగూడ కేంద్రంగా ఈ నెల 17న నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ విజయ భేరి సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి పర్యవేక్షణలో ఓఆర్‌ఆర్‌కు సమీపంలోని ఖాళీ స్థలంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. కనీసం వంద మంది కూర్చునేలా ప్రధాన వేదిక సహా వీవీపీ గ్యాలరీలు, మహిళలు, నియోజకవర్గ, మండలస్థాయి నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, సాధారణ కార్యకర్తల కోసం ప్రత్యేక గ్యాలరీలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన ప్రాంతాన్ని జేసీబీలు, డోజర్లతో చదును చేసే ప్రక్రియను ప్రారంభించారు. సభకు తరలివచ్చే ముఖ్య నేతలు, కార్యకర్తల వాహనాల పార్కింగ్ కోసం ఇటు రావిర్యాల వైపు, అటు శంషాబాద్ వైపు, కడ్తాల్ వైపు ఇలా వేదికకు నాలుగు వైపులా నాలుగు ప్రాంతాలను ఎంపిక చేశారు. సుమారు వంద ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించే ఈ సభకు పది లక్షల మందికి తగ్గకుండా తరలించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పలువురు ఎంపీలు, ఆయా రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులు సభకు హాజరుకానున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

నియోజకవర్గాల వారీగా టార్గెట్లు

జనసమీకరణ కోసం నియోజకవర్గాల వారీగా నేతలకు టార్గెట్లు ఇచ్చారు. తుక్కుగూడకు ప్రవేశించే నాలుగు ప్రధాన రహదారుల్లో నాలుగు భారీ స్వాగత ద్వారాలతో పాటు భారీ కటౌట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇదిలా ఉంటే పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లు రవి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం నేతలు భాస్కర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, శనివారం సభాస్థలిని పరిశీలించారు.

గొర్రెల దొంగల ముఠా గుట్టురట్టు

- ఐదుగురు నిందితులకు రిమాండ్
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి



పోలీసుల అదుపులో నిందితులు

పరిగి: అంతరాష్ట్ర గొర్రెల దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. చన్గోముల్ పీఎస్ పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామానికి చెందిన మల్కపురం రాములు తన జీవాల మంద నుంచి గుర్తు తెలియని దుండగులు 20 గొర్రెలు ఎత్తుకెళ్లారని ఆగస్టు 28న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే పోలీసులు కేసు దర్యాప్తు మొదలు పెట్టారు. దొంగతనం జరిగిన స్థలంలో మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా వివరాలు సేకరించారు. నెట్‌వర్క్ ఆధారంగా నగరంలోని జియాగూడకు మార్కెట్‌కు తరలించినట్లు గుర్తించారు. అక్కడ మాటువేసిన పోలీసులు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా యమ్మూర్, దేవనకొండ గ్రామాలు పెద్దకడపూర్ మండలాలకు చెందిన ఉప్పరి రామాంజనేయులు, షేక్ బడేశావాలి, ఉప్పరి బోన్న, సయ్యద్ బేశావాలి, బోయ సురేశ్‌లను అదుపులోకి తీసుకుని విచారించారు. చన్గోముల్, చేవెళ్ల పీఎస్‌ల పరిధిలో 9మంది దొంగల ముఠా దొంగతనాలను పాల్పడినట్టు అందులో నలుగురు పరారీలో ఉన్నారని పోలీసుల విచారణలో తేలింది.

కూలీ పనులకు వచ్చి..

గొర్రెల దొంగల ముఠా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో గ్రామాలను ఎంచుకుని అక్కడ కూలీ పనులకు వెళ్తారు. గ్రామంలో వివరాలు సేకరించి గొర్రెల మంద ఉండే ప్రాంతాలు తెలుసుకుని యజమానుల కదలికలను సేకరిస్తారు. మందల ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించిన అనంతరం జీవాలను వాహనాల్లో ఎక్కించుకుని వెళ్లి నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో విక్రయించేవారని తెలిపారు. ఈ కేసులో దొంగతనం చేసిన గొర్రెలు ఇందుకు వాడిన ఒక బొలేరో వాహనం, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. చేవెళ్ల పరిధిలో జరిగిన చోరీలోనూ 20 గొర్రెలు, ఒక వాహనం, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రెండు పీఎస్‌ల పరిధిలో జరిగిన దొంగతనం కేసుల్లో మొత్తం 9మంది ఉండగా అందులో ఐదుగురిని పట్టుకుని రిమాండ్‌కు తరలించామని.. మిగిలిన వారిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకరామయ్య, సీసీఎస్ సీఐలు బలవంతయ్య, బాలస్వామి, రవికుమార్, చన్గోముల్ ఎస్సై గిరన్న సిబ్బంది పాల్గొన్నారు.

ఎదురు చూపులు..

- ఇరవై ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు
- నేటికీ రూ.15వేలలోపే వేతనం
- పది రోజులుగా పోరుబాట
- పట్టించుకోని ప్రభుత్వం



బడి మానేసిన పిల్లల సర్వేలో పాల్గొన్న సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు (ఫైల్)

కుల్కచర్ల: విద్యా వ్యవస్థలో తక్కువగా కనిపిస్తూ ఎక్కువ పనులు చేసే ఉద్యోగులుగా పేరున్న సర్వశిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ) ఉద్యోగుల జీవితాలు నానాటికీ ఇబ్బందులతోనే సహవాసం చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల సమయంలోనైనా సర్కారు తమ గోడును వింటుందేమోననే ఆశతో పోరుబాట పట్టారు.

జిల్లా వ్యాప్తంగా 746 మంది

కస్తూర్బా ఉపాధ్యాయులు, పాఠశాలల సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్‌లు, ప్రత్యేక అవసరాల విద్యార్థుల బోధకులు, ఆర్ట్, బోధన సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్స్ వంటి ఉద్యోగాలలో జిల్లా వ్యాప్తంగా 746మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా సుమారు 20 ఏళ్లుగా విధులు నిర్వహిస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు.

సమస్యలతోనే సహవాసం

20 ఏళ్లుగా అందరితో సమానంగా విధులు నిర్వహిస్తున్నా.. తాము చేస్తున్న పనికి గుర్తింపు ఉండటంలేదని వాపోతున్నారు. సమాన పనికి సమాన వేతనం అంటూ తమ గొంతును అక్కడక్కడా వినిపిస్తున్నా తమ గోడును పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ వారికి ఇచ్చే జీతంలో తమకు సగం కూడా అందడం లేదని వాపోతున్నారు. ఇప్పటికీ తమ జీతాలు రూ.7వేల నుంచి రూ.15వేల లోపే ఉంటున్నాయన్నారు.

ఉద్యోగ భద్రతకు పోరాటం

ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్నా తమ జీవితాలు మారడం లేదని ఎస్ఎస్ఏ ఉద్యోగులు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పోరుబాట పట్టారు. తమకు ఉద్యోగభద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిస్తున్న సౌకర్యాల మాదిరిగా తమకు సౌకర్యాలు కల్పించాలని 10రోజులుగా ఆందోళన చేస్తున్నారు.

అభద్రతాభావంలో విధులు



తాము ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్నప్పటికీ సరైన గుర్తింపు లభించడం లేదు. విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తున్నా నామమాత్రపు జీతాలు అందిస్తున్నారు. మమ్మల్ని గుర్తించకపోవడంతో అభద్రతాభావంలో విధులు నిర్వహిస్తున్నాం.

– సంతోష కుమారి, ఆర్ట్ టీచర్

రెగ్యులరైజ్ చేయాలి



జిల్లా వ్యాప్తంగా సర్వ శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. 20 ఏళ్లుగా పనిచేస్తున్నా సరైన గుర్తింపు, గౌరవం, వేతనాలు లభించడం లేదు. ప్రభుత్వం తమను చిన్నచూపు చూడొద్దు.

–గాంగ్యానాయక్,సీఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షుడు

క్రీడారంగానికి ప్రాధాన్యత

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్



మాట్లాడుతున్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్

హుడాకాంప్లెక్స్: ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డా.ఆంజనేయగౌడ్ అన్నారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో శనివారం జాతీయ కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్–2023 పోటీలు అట్టహాసంగా ప్రారంభమాయ్యయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో క్రీడా రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. క్రీడాకారులు పతకాల పంట పండిస్తున్నారని పేర్కొన్నారు. సినీనటుడు సుమన్ మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి అద్భుతమని, పదేళ్లలో వందేళ్ల పురోగతి కనిపిస్తోందన్నారు.కరాటేతో ఆత్మరక్షణతో పాటు ఆత్మవి శ్వాసం పెరుగుతుందని, ఏ రంగంలోనైనా విజేతలుగా ఎదుగుతారన్నారు. మహిళల ఆత్మ రక్షణ కోసం విద్యార్థినులకు పాఠశాల స్థాయిలోనే సిలబస్‌లో కరాటేను చేర్చి,నేర్పించాలని సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు.ప్రాచీన యుద్ధకళ అయిన కరాటేతో అనేక ప్రయోజనాలున్నాయని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. అనంతరం జాతీయ కరాటే పోటీల నిర్వాహకుడు, సినీహీరో విశ్వక్‌సేన్ తండ్రి గ్రాండ్ మాస్టర్ రాజును అతిథులు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత సి.కళ్యాణ్, దైవజ్ఞశర్మ, చిన్న శ్రీశైలం యాదవ్, స్పోర్ట్స్ అథారిటీ అధికారులతో పాటు వివిధ రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

తాండూరు రూరల్: తాగుడుకు బానిసై ఓ వ్యక్తి రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తాండూరు–రుక్మాపూర్ రైల్వేట్రాక్ వద్ద శనివారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. తాండూరు మండలం కోట బాసుపల్లి గ్రామానికి చెందిన వడ్డె కృష్ణ(26). కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. గత కొంత కాలంగా కృష్ణ తాగుడుకు బానిస య్యాడు. శనివారం రుక్మాపూర్ సమీపంలోని రైల్వేట్రాక్ వద్ద ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.

ఎదురెదురుగా బైకులు ఢీ

ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం

అనంతగిరి: ఎదురెదురుగా వస్తున్న బైకులు బలంగా ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా, మరోకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన శనివారం సాయంత్రం వికారాబాద్ మండలంలోని సర్పన్‌పల్లి గేట్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం ధారూర్ మండలం అంతారం గ్రామానికి చెందిన మల్లికార్జున్‌రెడ్డి(17) తన గ్రామం వైపు బైక్‌పై వెళ్తున్నాడు. మలుపు దగ్గర సర్పన్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి బైకులు ఎదురెదురుగా బలంగా ఢీకొ న్నాయి. దీంతో మల్లికార్జున్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మరోవ్యక్తి శ్రీనివాస్‌రెడ్డికి కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసు కున్న పోలీసులు ఘటన వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వేగేట్ మూసివేత



మూసేసిన రైల్వే గేటు

మర్పల్లి: మండల కేంద్రంలోని రైల్వేగేటు (ట్రాక్) శనివారం సాయంత్రం 6 గంటల నుం చి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు మూసి ఉంటుందని మర్పల్లి రైల్వే డిపార్ట్‌మెం ట్ అధికారి మైపాల్ ఓ ప్రకటనలో తెలిపాడు. రైల్వేగేట్ ట్రాక్‌పై మరమ్మతుల పనులు చేపడు తున్నామని దీంతో గేటు మూసి వేస్తున్నామని చెప్పారు. ఈ విషయమై ఇప్పటికే గ్రామాల్లోని ప్రజలకు దండోరా ద్వారా సమాచారం చేరవేసేందుకు మండలస్థాయి రెవెన్యూ అధికా రులకు తెలిపినట్లు వివరించారు. కావునా, వాహనదారులు సహకరించాలని ఆయన మం డల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కల్తీ చాయపత్తి పట్టివేత



వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాములు

కొడంగల్ రూరల్: అక్రమ సరుకుల రవాణా, కల్తీ వస్తువుల తయారీ, అమ్మకంపై చర్యలు తప్పవని సీఐ రాములు హెచ్చరించారు. శని వారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ కార్యాల యంలో కల్తీ చాయపత్తి అమ్ముతున్న నింది తుడి వివరాలు వెల్లడించారు. శనివారం అంబే డ్కర్ చౌరస్తాలో పోలీసు, టాస్క్‌ఫోర్స్ సిబ్బం ది వాహనాల తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో తాండూర్‌కు చెందిన మహ్మద్ ఇస్మాయిల్ అం బేడ్కర్ చౌరస్తాలో చాయపత్తి అమ్ముకోవడా నికి వచ్చాడు. ఆ వ్యక్తిపై అనుమానంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా కల్తీ చాయపత్తి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అతని దగ్గర నుంచి 1క్వింటా 53కిలోల కల్తీ చాయపత్తిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రాములు తెలిపారు. ప్రజలకు హాని కలిగించే ఆహార పదార్థాలు అమ్మినా, తయారుచేసినా కఠిన చర్యలు తప్పవని అన్నారు.

అవగాహన ఏది?

- పీఎంకేఎంవై రైతులకు రూ.3 వేల పింఛన్
- అవగాహన కల్పించని అధికారులు
- ప్రీమియం చెల్లించని రైతులు
- నీరుగారుతున్న లక్ష్యం



దౌల్తాబాద్: రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. ఇం దులో భాగంగానే రైతులకు చేదోడుగా పింఛన్ అం దించాలని కేంద్రం మూడేళ్ల క్రితం ప్రధానమంత్రి కిసాన్ మన్‌ధన్ యోజన పథకాన్ని (పీఎంకేఎంవై) ప్రారంభించింది. ఈ పథకంలో 60 ఏళ్లు దాటిన వారికి ప్రతి నెలా రూ.3వేల పింఛన్ అందుతోంది. వయస్సు ఆధారంగా ప్రీమియం చెల్లించాల్సి ఉం టుంది. అయితే, రైతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి. మండలంలో మొత్తం 30వేల మంది రైతులు ఉన్నారు. వ్యవసాయ అధికారులు 2021లో మొక్కుబడిగా రైతులకు అవగాహన కల్పించారు. రెండేళ్లుగా ఈ పథకంపై రైతులకు ఎలాంటి అవ గాహన కల్పించకపోవడంతో చాలా మంది రైతులు నష్టపోతున్నారు. ఎంతమంది అర్హులు. ఎంత మం ది దరఖాస్తు చేసుకున్నారో కూడా సంబంధిత వ్యవ సాయ అధికారుల వద్ద రికార్డు లేకపోవడం గమ నార్హం.

రూ.55తో ప్రారంభం..

ప్రధానమంత్రి కిసాన్ మన్‌ధన్ యోజన పథకంలో చేరిన రైతులు నెలకు రూ.55 నుంచి కడుతూ రావా లి. గరిష్ఠంగా రూ.200 వరకు కట్టాలి. మీరు ఏ వయస్సులో పథకంలో చేరారనే అంశం ప్రాతిపది కన మీరు చెల్లించాల్సిన మొత్తంపై ఆధారపడి ఉం టుంది. 18 ఏళ్లలోనే స్కీమ్‌లో చేరితే నెలకు రూ.55 కడితే సరిపోతుంది. అదే 40 ఏళ్ల వయస్సులో చేరితే నెలకు రూ.200 చెల్లించాలి. 60 ఏళ్లు దాటిన తర్వాత ప్రతి నెలా రూ.3వేలు వస్తాయి. నేరుగా బ్యాంక్ అకౌంట్లోనే డబ్బులు జమవుతాయి.

అనర్హులు ఎవరంటే..

- చిన్న, సన్నకారు రైతులు, చట్టబద్ధమైన సామా జిక భద్రత పథకాల్లో ఉన్నవారు. రాష్ట్ర ఉద్యోగ బీమా పథకం, ఎంప్లాయిమెంట్ ఫండ్ ఆర్గనైజే షన్ స్కీంతో ఉన్నవారు.
- ప్రధానమంత్రి శ్రమయోగి మన్‌ధన్ యోజనలో ఉన్న రైతులు సంస్థాగత భూములు
- కలిగిన వారు.
- రైతు కుటుంబంలో ఎవరైనా గతంలో లేదా ప్రస్తుతం రాజ్యాంగ పదవిలో ఉన్నవారు.
- కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు పదవీ విరమణ పొం దిన ఉద్యోగులు
- రూ.10వేలుపైన పింఛన్ పొందుతున్న వారు. ఆదాయ పన్ను చెల్లించేవారు అనర్హులు.

అర్హతలు వివరాలిలా..

- ఐదెకరాల్లోపు వ్యవసాయ భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు
- 18నుంచి 40 ఏళ్ల లోపు మాత్రమే ఉండాలి.
- భార్యాభర్తలు విడివిడిగా దరఖాస్తు చేసుకో వచ్చు.
- వయస్సు ఆధారంగా ప్రతి నెలా రూ.55 నుంచి రూ.200 వరకు ప్రీమియం చెల్లించాలి.
- రైతు చెల్లించే ప్రీమియంతో సమానంగా కేంద్రం వాటా కూడా చెల్లిస్తుంది.
- దరఖాస్తు చేసుకున్న వారు 60 ఏళ్ల ముందుగా మరణిస్తే చెల్లించిన మొత్తం వడ్డీతో సహా తిరిగి నామినికి చెల్లిస్తారు.
- రైతులు కామన్ సర్వీస్ సెంటర్లు, మీసేవా కేం ద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చు.

శాంతిభద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్



మాట్లాడుతున్న డీఎస్పీ శేఖర్ గౌడ్

- పలు ఇళ్లల్లో తనిఖీలు
- 10 వాహనాలు సీజ్
- తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్

తాండూరు టౌన్: శాంతిభద్రతల పరిరక్షణకు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం రాత్రి తాండూరు పట్టణంలోని సాయిపూర్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ధ్రువపత్రాలు సరిగ్గాలేని 10 వాహనాలను సీజ్ చేశారు. అలాగే, సుమారు 100 ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. పలువురి ఆధార్‌కార్డుతో పాటు పలు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భం గా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు ప్రశాంతం గా జీవనం సాగించేందుకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ రక్షణగా ఉంటుందన్నారు. చిన్న విషయాలకు గొడవలు పడి కేసులతో కోర్టుల చుట్టూ తిరిగి జీవితాలను నాశనం చేసుకో వద్దని సూచించారు. మైనర్ పిల్లలకు వాహ నాలను ఇస్తే ఇంటి యజమానిపై కేసు నమోదు చేస్తామని చెప్పారు. కార్డన్ సెర్చ్‌లో రూరల్ సీఐ రాంబాబు, ఎస్సైలు అబ్దుల్ రవూఫ్, మధుసూ దన్ రెడ్డి, వేణుగోపాల్ గౌడ్, పలువురు కానిస్టే బుళ్లు పాల్గొన్నారు.

అధికారిపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ నేత పీర్‌మహ్మద్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పరిగి: సీలింగ్ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన అధికా రిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ డివిజన్ కార్య దర్శి పీర్ మహ్మద్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని రాఘవపూర్‌లో సర్వే నంబర్ 94,95,96ల్లోని 22.22 ఎకరాల భూమి సీలింగ్ భూమి ఉందన్నారు. సీలింగ్ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. చాలా మంది రైతుల పట్టాభూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని వారు కార్యాలయాల చుట్టూ తిరిగిన చేయకుండా సీలింగ్ భూమిని డబ్బులకు ఆశపడి నిషేధిత జాబితా నుంచి తొలగించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే ఉన్నత అధికారులు అక్రమాలకు పాల్పడిన అధి కారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల కార్యదర్శి వెంకటేశ్ తదిత రులు పాల్గొన్నారు.

మా భూములను వదిలేది లేదు



ధారూరు: తహసీల్దార్‌తో వాగ్వాదానికి దిగిన గిరిజన రైతులు



ధారూరు: ధర్నా చేస్తున్న రైతులను అడ్డుకున్న పోలీసులు

- రాంపూర్‌తండా గిరిజనుల ఆందోళన
- వందేళ్లుగా సాగులో ఉన్నామని వెల్లడి
- నోటీసులైనా ఇవ్వకుండా ఇతరులకు ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని మండిపాటు
- తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల నిలదీత

ధారూరు: శతాబ్ద కాలంగా సాగు చేసుకుంటున్న 70 ఎకరాల భూములను ఇతరులకు ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ధారూరు మండలంలోని రాంపూర్‌తండా గిరిజన రైతులు శనివారం తాండూరు– హైదరా బాద్ ప్రధాన రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ భూము లకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా బదలాయింపు ఎలా చేశారని నిలదీశారు. తమ భూములను ఇతరులకు ధారాదత్తం చేస్తే పురుగుల మందు తాగి చస్తాం తప్పా, భూముల్ని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడు తూ.. నవాబు భార్య ఫజలున్నీసాబేగం నుంచి కూతురుకు, కూతురు నుంచి ఇతరులకు భూ బద లాయింపు జరిగినట్లు డాక్యుమెంట్లు ఉన్నందున రిజిస్ట్రేషన్ చేశామని తెలిపారు. ధరణి పోర్టల్‌లో ఉన్న వివరాల ప్రకారం రిజిస్ట్రేషన్ చేశామని, తం డాకు చెందిన కొంతమంది అభ్యంతరం లేదని కూడా రాసి ఇచ్చారని ఆయన తెలిపారు. రాత పూర్వకంగా రాసిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పేర్కొనడంతో వారంతా కలిసి వినతి పత్రం సమర్పించారు.

ధరణి దగా చేసింది..

కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ తమను దగా చేసిందని, వందేళ్లుగా సాగులో ఉన్నా ఇతరులకు ఎలా కట్టబెట్టారని గిరిజనులు ఆం దోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో తాండూ రుకు వెళ్తున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని అడ్డుకుని సమస్యను వివరించాలని ప్రయత్నించగా మంత్రి కలవకుండానే వెళ్లిపోవడంపై పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు సర్దిచేప్పే ప్రయత్నం చేయడగా వినకుండా గిరిజనులు రోడ్డు పైకి వచ్చే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని పంపేశారు.

కంగ్రాట్స్ సర్..

- మంత్రిని కలిసిన పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి
- గతేడాది పట్నం మహేందర్‌రెడ్డితో వివాదం
- ప్రొటోకాల్ ప్రకారం పుష్పగుచ్ఛం అందించిన అధికారి



మంత్రి మహేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఐ రాజేందర్‌రెడ్డి

తాండూరు: తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి మంత్రి మహేందర్‌రెడ్డికి సెల్యూట్ చేశారు. శని వారం తాండూరు పర్యటనకు వచ్చిన గనులు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని సబ్ డివిజన్ పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీ శేఖర్‌గౌడ్ ఆ ధ్వర్యంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి నివాసంలో మంత్రి మహేదర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా డీఎ స్పీతో పాటు సీఐలు, ఎస్సైలు పుష్పగుచ్ఛం అందిం చి శుభాకాంక్షలు తెలిపి గౌరవవందనం చేశారు. అలాగే, పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి మంత్రి మహేం దర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి సెల్యూట్ చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. గతేడాది జరిగిన భావిగి భద్రేశ్వర జాతర ఉత్సవా లలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి మంత్రి మహేందర్ రెడ్డి వర్గీయుల మధ్య గొడవ జరిగిన విషయం తెలి సిందే.. అయితే, ఈ విషయంలో పట్టణ సీఐ ప్రోటో కాల్ పాటించలేదంటూ మహేందర్‌రెడ్డి పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డిని ఫోన్‌లో దూషించారు. అయితే, మహేందర్‌రెడ్డి, సీఐల మధ్య జరిగిన ఆడియో సం భాషణ సోషల్ మీడియాలో వైరలయ్యింది.

అభివృద్ధి పనుల పరిశీలన



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కొడంగల్: మున్సిపల్ పరిధిలోని పలు కాల నీల్లో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి శనివారం పర్య టించారు. మురుగు కాల్వల నిర్మాణం, సీసీ రోడ్లను పరిశీలించారు. బాలాజీనగర్, ఆర్యన గర్ కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. అనంతరం పట్టణంలోని పాత వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మధుసూ దన్ రావు యాదవ్, సరోజ, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బ్లాస్టింగ్‌ను అడ్డుకున్న పోలీసులు

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని పిగ్లీ పూర్ గ్రామం సర్వే నంబర్ 51లో ఎలాంటి అనుమతులు లేకుండా బ్లాస్టింగ్‌లును అబ్దు ల్లాపూర్‌మెట్ పోలీసులు అడ్డుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఓ వెంచర్‌లో భారీస్థాయిలో పేలుళ్లు చేపడుతున్నారన్న సమాచారం మేరకు శనివారం పోలీ సులు ఘటనా స్థలానికి వెళ్లి బ్లాస్టింగ్‌ను అడ్డుకు న్నారు. పోలీసులు రావడాన్ని గమనించిన బ్లాస్టింగ్‌కు పాల్పడే వ్యక్తులు పారిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గిరిజన యువకుడిపై దాడి దారుణం



మాట్లాడుతున్న గిరిజన సంఘ నాయకులు

పరిగి: గిరిజన యువకుడిపై దాడికి పాల్పడిన ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివా స్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చౌడాపూర్ మండలంలోని చాకల్‌పల్లి తండాకు చెందిన గిరి జన యువకుడిని ఎక్సైజ్ పోలీసులు దారుణంగా కొట్టడం ఏంటని ప్రశ్నించారు. ఎందుకు కొట్టారని ప్రశ్నించినందుకు 15 మందిపై అక్రమంగా కేసులు నమోదు చేశారని ఆరోపించారు. ప్రజా స్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదాని ఆవేదన వ్యక్తం చేశారు. యువకుడిపై దాడికి పాల్పడిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల గిరిజన సంఘాల ఆధ్వర్యం లో రాస్తారోకోలు, కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు అరుణ్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ అప్పగింత



బాధితుడికి ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది

మర్పల్లి: ఓ వ్యక్తి మొబైల్ ఫోన్ పోగొట్టుకొన్న ఘటన శనివారం మండలంలోని పట్లూర్‌లో చోటు చేసుకుంది. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మర్పల్లి పోలీసులు గంటలో సదరు వ్యక్తికి ఫోన్ అప్పగిం చారు. ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. మహ్మద్‌ఖాదర్ అనే వ్యక్తి శనివారం వ్యవసాయ పనుల నిమిత్తం పొలం పనులకు బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో రూ.45 వేల విలువ గల సెల్‌ఫోన్ పడిపోయింది. పొలం వద్దకు వెళ్లి చూడగా ఫోన్ జేబులో లేదు. దీంతో వెంటనే మహ్మద్ ఖాదర్ మర్పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో గంట వ్యవధిలో ఫోన్‌ను స్వాధీనం చేసుకొని సదర్ వ్యక్తికి అప్పగించారు. మహ్మద్‌ఖాదర్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ప్రశాంత్‌రెడ్డి



మంత్రి కేటీఆర్‌తో నాయకుడు ప్రశాంత్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: మర్యాదపూర్వకంగా మంత్రి కేటీ ఆర్‌ను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తనయుడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌రెడ్డి శనివారం కలిశారు. రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా విదేశీ పర్యటనను ముగిం చుకుని వచ్చిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి నట్లు ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కాటమయ్య బోనాలు



కద్లాల్: కాటమయ్య బోనాల ఊరేగింపు

కద్లాల్: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యం లో శనివారం కాటమయ్య బోనాల పండుగను, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఊరేగింపుగా వెళ్లి కాటమయ్య ఆలయం లో నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకు న్నారు. పాడి పంటలతో చల్లగా చూడాలని ఆల యంలో పూజలు జరిపారు. ఈ సందర్భంగా డప్పుల దరువులు, పోతురాజుల విన్యాసాలు, యువకుల ఆటలతో హోరెత్తింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటయ్యగౌడ్, గౌడ సంఘం మం డల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్,గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, సర్పంచ్ లక్ష్మీనర్సింహా రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి,డాక్టర్ రమేశ్, నాయ కులు యాదయ్యగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం

పరిగి సివిల్ కోర్టు ఇన్‌చార్జి జడ్జి జనార్దన్



కొడంగల్ రూరల్: కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తి శ్రీరామ్



పరిగి: కేసులు పరిష్కరిస్తున్న ఇన్‌చార్జి జడ్జి జనార్దన్, తదితరులు

పరిగి: రాజీయే రాజమార్గమని పరిగి సివిల్ కోర్టు ఇన్ చార్జి జడ్జి జనార్దన్ అన్నారు. శనివారం వివిధ కేసులపై జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. 700 కేసుల్లో ఇరువురికి రాజీ కుదిర్చారు. అనంతరం జడ్జి మాట్లాడు తూ.. పంతాలకు పోయి గొడవలు పెంచుకోవద్దని సూచించారు. క్షణికావేశంలో చేసిన తప్పులు పలు కేసులకు దారితీస్తాయన్నారు. ఎలాంటి కేసులైనా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కావునా కేసులు ఉన్న వారు లోక్ అదాలత్‌ను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీపీ దీపారాణి, ఏజీపీ వెంకట్‌రెడ్డి, బార్ అసోసియే షన్ అధ్యక్షుడు రాంచంద్రయ్య, న్యాయవాదులు నర సింహారావు, వెంకట్‌రాములు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి


కొడంగల్ రూరల్: రాజీ మార్గమే రాజమార్గమని కొడంగల్ మున్సిఫ్‌కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మున్సిఫ్‌కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన కక్షిదారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టులో చాలా సమయం పడుతుందని, లోక్‌అదాల త్‌లో సత్వరమే పరిష్కరించుకునేందుకు వీలు ఉం టుందన్నారు. కోర్టు తీర్పు, లోక్ అదాలత్ తీర్పు ఒకటేనని అన్నారు. కేసుల రాజీతో డబ్బు, సమయం ఆదా అవుతుందని చెప్పారు. కక్షిదారులు లోక్ అదాల త్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో మొత్తం 162కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, సీఐరాములు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 95 కేసుల పరిష్కారం

తాండూరు టౌన్: తాండూరు జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి శివలీల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 95 కేసులు పరిష్కారమయ్యాయి. 53 క్రిమినల్ కేసులు, 17 సివిల్ కేసులు, నాలుగు భరణం కేసులతో పాటు పలు కేసులు పరిష్కారమయ్యాయి. పలువురు కక్షిదారులకు విధించిన రూ. 89వేలు జరిమానా రూపంలో చెల్లిం చారు. అలాగే, మరో 1770 సాధారణ కేసుల్లో రూ. 1,29,590లను న్యాయమూర్తి జరిమానా విధించారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ న్యాయవాదులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

పచ్చందాలు

షాబాద్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఎటు చూసినా పొలాలన్నీ పచ్చగా కళకళలాడుతున్నా యి. ఈ దృశ్యాలను శనివారం సాక్షి కెమెరా క్లిక్ మనిపించింది. పత్తి, వరి, మొక్కజొన్న, జొన్న పంటలు ఏపుగా పెరిగి మనోహరంగా కన్పి స్తున్నాయి. షాబాద్ మండలం నరెండ్లగూడ, మల్లారెడ్డి, తిర్మలాపూర్, ఏట్ల ఎర్రవల్లి, తిమ్మా రెడ్డిగూడ, హైతాబాద్, మద్దూర్, తాళ్లపల్లి, మన్‌మర్రి, అంతారం గ్రామాలకు వెళ్లే దారిలో పంటలు మనస్సుకు ఆహ్లాదం కలిగిస్తున్నాయి.



నరెడ్లగూడ సమీపంలోని వరి పంట